



నేడు పిఎన్‌ఎం జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజానాట్యమండలి 12వ జిల్లా మహాసభలు 23వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ఎ,బి,ఇ, బ్లాక్‌లో నేడు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రూరల్ కమిటీ కార్యదర్శి బత్తల కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ మహాసభలు ప్రారంభమవుతాయని, జిల్లా నలుమూలల నుంచి ప్రజానాట్య మండలి కళాకారులందరూ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కళాకారుల ప్రదర్శన , అనంతరం ప్రతినిధుల సభ, ప్రజానాట్యమండలి నూతన జిల్లా కమిటీ ఎన్నిక, అనేక కళారూపాల ప్రదర్శన ఉంటుందన్నారు. అన్ని డివిజన్ల నుంచి అన్ని రకాల కళాకారులందరిని గుర్తించి పార్టీ రూరల్ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, మన ప్రజా సంఘాలు నాయకులు, కార్యకర్తలు ఈ జిల్లా మహాసభలకు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఒంటిగంట వరకు కళా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.



బుచ్చి మండల మహాసభ నూతన కమిటీ

మహానుభావులు పుట్టిన చోట సైకోలా..



కోవూరు బజార్ సెంటర్‌లో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

◆పెన్నా ఇసుక, సిలికా తరలిపోతుంది..
◆ఎపి జెన్కో ప్రయివేటీకరణ తగదు
◆కోవూరు సభలో నిప్పులు చెరిగిన చంద్రబాబు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి/కోవూరు

నెల్లూరులో మహానుభావులు శ్రీపొట్టిశ్రీరాములు, బెజవాడ గోపాల్‌రెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య వంటి నేతలు పుట్టిన ఇక్కడ నేడు సైకో ప్రజాప్రతినిధులు ఉన్నారని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కోవూరులో శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. జాతీయ రహదారి సాయిబాబా గుడి ప్రాంతం నుంచి సాలుచింతల వరకూ రోడ్ షో సాగింది. పట్టణంలో భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. బజార్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎంతో ఉన్నతమైన నేతలకు కేంద్రమని అలాంటి చోట సైకో లాంటి ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నారని నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. పెన్నా నదిలో దొరికే ఇసుకను తన పాలనలో ఉచితంగా అందించామన్నారు. ఇప్పుడు వైసిపి నేతలు చెన్నయ్, బెంగుళూరు, హైదరాబాద్ నగరాలకు ఇసుకను తరలిస్తున్నారన్నారు. ఇసుక కొరత కారణంగా రాష్ట్రంలో ఐదు లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను అధికారంలోకి వస్తే ఇసుకను సాధారణ పరిస్థితికి తీసుకొస్తానన్నారు. ఎపి జెన్కో పవర్ ప్రాజెక్టును ప్రయివేటీకరించాలని అనుకోవడం సరికాదన్నారు. ఏడాది నుంచి కార్మికులు పోరాటం చేస్తుంటే ఈ ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. గూడూరు ప్రాంతంలో నాణ్యమైన సిలికా దొరుకుతుందని, అప్పట్లో టన్ను రూ.8నుంచి 1400లు ఉండగా ఇప్పుడు దానిని కూడా వైసిపి నేతలు దౌర్జన్యంగా లాక్కున్నారన్నారు. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధికి ఎంతో కష్టపడి పనిచేశామని జగన్మోహన్‌రెడ్డి ధన దాహం వల్ల ఇద్దరు అన్నదమ్ముల మధ్య వివాదం పెట్టించి మరో వ్యక్తికి అప్పగించేలా చేశారన్నారు. దగదర్తి విమానాశ్రయానికి తాను శంకుస్థాపన చేసి భూసేకరణ చేసి నిధులు కేటాయిస్తే ఇప్పుడు అక్కడ కాదని, రామాయపట్నం వద్ద ఏర్పాటు చేస్తామనడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఆసమయం ఎంతో దూరం లేదన్నారు. వైసిపి ఎంఎల్‌ఎలు సైకోల్లా వ్యవహరిస్తూ తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడి కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బహిరంగ సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు జిలా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు.



కోవూరు సభకు హాజరైన జనం



మాట్లాడుతున్నజెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ

అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు: గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జెడ్‌పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, అధికారులను ఆదేశించారు. శుక్రవారం జెడ్.పి. సమావేశ మందిరంలో జెడ్‌పి చైర్పన్ అధ్యక్షతన ప్రణాళిక ఆర్థిక విషయాలు, పనుల విషయాలు, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య, వ్యవసాయం, స్త్రీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ విషయాలు తదితర విషయ అంశాలపై స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ స్థాయి సంఘ సమావేశంలో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు తెలియజేశారు. . ఈ అంశాలపై స్పందించిన జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ సభ్యులు సమావేశంలో తెలిపిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాల వివరాలను సంబంధిత జెడ్.పి.టి.సి.లకు, ఇతర ప్రజాప్రతినిధులకు ఖచ్చితంగా తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, పంచాయతీ రాజ్ శాఖ అశోక కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ రంగ వర ప్రసాద్, ఎస్పిడిసిఎల్ ఎస్.ఇ వెంకట సుబ్బయ్య, జడ్.పి.టి.సి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల రద్దును నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




ర్యాలీ నిర్వహిస్తున్న నెల్లూరు రూరల్, టౌన్ నాయకులు, లబ్ధిదారులు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లతో అనేక మంది అవ్వాతాతలు జీవనం సాగిస్తున్నారని, అటువంటిది కార్పొరేషన్ అధికారులు కుంటి సాకులు చూపిస్తూ పెన్షన్లు నిలిపివేస్తూ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని, లబ్ధిదారులం దరికీ పెన్షన్లు యథాతథంగా పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వం సామాజిక పింఛన్లలో కోత పెట్టడానికి కుంటిసాకులతో పింఛన్లు రద్దు చేయడాన్ని నిరసిస్తూ పెన్షన్లు నిలిపివేస్తున్నట్లు నోటీసులు అందుకున్న లబ్ధిదారులతో కలిసి సిపిఎం నాయకులు భారీ స్థాయిలో బారాషాహిద్ దర్గా నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి నుంచి పెన్షన్లు రూ.250లు పెంచుతూ ప్రకటన విడుదల చేసిందన్నారు. ఈ ప్రకటనతో ప్రజానీకం ఎంతో సంతోష పడ్డారన్నారు. ఆ సంతోషం ఒక్క క్షణం కూడా పెన్షన్‌దారులకు లేకుండా కార్పొరేషన్ అధికారులు అనేక మంది లబ్ధిదారులకు పెన్షన్లు రద్దు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. లబ్ధిదారుల విద్యుత్ వినియోగం 300 యూనిట్ల కంటే ఎక్కువగా ఉందని, పెన్షన్ ఎందుకు నిలిపివేయకూడదని అని, లబ్ధిదారుల పేరుతో నివాస స్థలాలు, భూములు లేకపోయినప్పటికీ అవన్నీ ఉన్నాయంటూ పలు రకాల కారణాలు చూపిస్తూ పెన్షన్లు నిలిపి వేసేందుకు కుట్రపన్ని కార్పొరేషన్ పరిధిలోనే దాదాపు 5 వేల మంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారన్నారు. ఇది చాలా అన్యాయమన్నారు. వాస్తవానికి నోటీసులు అందుకున్న వారిలో ఎక్కువ మంది పేరుతో అసలు విద్యుత్ మీటరు, నివాస స్థలం, భూములు లేవన్నారు. కార్పొరేషన్ అధికారులు లబ్ధిదారులకు పెన్షన్ నిలిపివేసేందుకు ఏయే కారణాలు చూపించారో అవి ఎక్కడ ఉన్నాయో తమకు చూపిస్తే సంతోషంగా జీవిస్తామని చెబుతున్నారన్నారు. తక్షణమే పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని, ప్రతి ఒక్కరికీ గతంలో ఏవిధంగా అయితే పెన్షన్లు పంపిణీ చేస్తున్నారో అదే తరహాలో అందజేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ఒక్కో వార్డులో 90 నుంచి 150 పింఛన్లకు పైగా నగరంలో అన్ని వార్డుల్లో 5వేలకు పైగా పింఛన్లను కుంటి సాకులతో రద్దు చేశారన్నారు. ఏ విచారణ లేకుండా యథాప్రకారం అందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం నాయకులు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కు పెన్షన్ల రద్దు సమస్యపై పునరాలోచన చేసి లబ్ధిదారులందరికీ యథాతథంగా పింఛన్లు పంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ పెన్షన్ల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు నగర, రూరల కార్యదర్శులు జి నాగేశ్వరరావు, కిన్నెర కుమార్, నాయకులు పి సూర్యనారాయణ, కొండా ప్రసాద్, బీడీ నరసింహ, మూలం ప్రసాద్, కత్తి పద్మ, ఎన్.వి. సుబ్బమ్మ, కె.చెంగయ్య, షేక్ రఫీ, షేక్ వయాజ్, రమణ, శ్రీనివాసులు, షేక్ జాఫర్, నక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వారికి ఆర్థిక సాయం


ప్రజాశక్తి-కందుకూరు: రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కందుకూరులో జరిగిన దుర్ఘటనలో గాయపడ్డ ముగ్గురు పార్టీ కార్యకర్తలు ఒంగోలులో చికిత్స పొందుతున్నారు. గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన చిలకల వెంకట కష్ణారెడ్డి, కందుకూరు కార్యక్రమానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి కష్ణారెడ్డిని పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. నాగేశ్వరరావు వైద్య ఖర్చుల కోసం ఆ కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. కందుకూరు మండలం శ్రీరంగారాజ పురం గ్రామానికి చెందిన వంకదారి పిచ్చయ్య రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించి, 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గుడ్లూరు మండలం దప్పలంపాడు గ్రామానికి చెందిన చెరుకూరి మాల్యాద్రి రిమ్స్ లోనే చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి, 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కుడాల కొండయ్య అనారోగ్య సమస్యలతో రిమ్స్‌లో చికిత్స పొందుతుండగా నాగేశ్వరరావు అతనిని కూడా పరామర్శించి, 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గుడ్లూరు మండలం, మోచర్ల గ్రామానికి చెందిన గోచిపాతల రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. మొదట కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రమేష్‌కు ప్రాథమిక చికిత్స చేసి, అనంతరం కావలి ఆసుపత్రికి తరలించారు. రమేష్‌ను గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు నరాల మాలకొండా రెడ్డి, కర్నాటి మల్లికార్జున రెడ్డి, గుత్తా మాలకొండయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, కందుకూరు పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజవర్గ ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీను, పార్టీ నాయకులు మద్దసాని వెంకటేశ్వర్లు, కుందుర్తి రాంబాబు, గోచిపాతల కోటేశ్వరరావు, ఇతర నాయకులు ఉన్నారు.



సాయం అందజేస్తున్న దృశ్యం

అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి-లింగసముద్రం: సర్వసభ్య సమావేశంకు హాజరు కానీ అధికారుల తీరు పట్ల మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశలకు అధికారులు రాకపోవడంపై నోటీసులు ఇవ్వాలని ఎంపిడిఒకు చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలను అప్రమత్తం చేసి వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, సచివాలయం ఎఎన్ ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిపి చెప్పారు. గ్రామానికి సమీపంలో మన్నేరు ఉన్న అక్కడ నుండి ఇసుక తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. పక్కనే ఇసుక ఉన్న అధికారులు అనుమ తులు ఇవ్వడం లేదని చినపవని సర్పంచ్ దామా సీతారామయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. పంట పొల్లాలో పంట కాలవులు పూడిక తీయాలని ఎన్ని సార్లు చెప్పిన ఉపాధి హమీ అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంల్లో రైతులే సొంతంగా తీపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత సమావేశంలో వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని జడ్‌పిటిసి సభ్యురాలు డాక్టర్ చెన్ను నళినిపద్మ అన్నారు. సమావేశం గ్రామంలో ఉన్న సమస్యను, ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారల దృష్టికి తెచ్చినప్పుడు వాటి పరిష్కరానికి పనిచేయాలని చెప్పారు. చినపవని గ్రామంలో ఉన్న పాఠశాలల భవనాలు శ్లాబు పెచ్చులు ఊడిపడటంతో విద్యార్థులకు ఆరుబయటే చదువులు చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని సంబధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని జడ్‌పిటిసి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ చంద్రసేన్, తహాశీల్దార్ సుధాకర్, సర్పంచులు వంటేల శ్రీనివాసులు, దామా సీతారామయ్య, పులి రాఘవులు, పేలపల్లి మహేష్‌బాబు, డబ్బుగొట్టు మల్లిఖార్జున, కొలికి లక్ష్మీనరసింహం, బొల్లినేని నాగేశ్వరరావు, మన్నేపల్లి బాబురావు, కేశంరెడ్డి పద్మావతి, కూరపాటి మాధవి, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య

ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు కె.మస్తానయ్య తెలిపారు. జనవరి 11వ తేదీ నుండి ల్యాండ్ సర్వే కోర్స్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కోర్సు కాలపరిమితి 4నెలలు ఉంటుందన్నారు. 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వ సాంకేతిక విద్య శిక్షణ విజయవాడ వారి ద్వారా సర్టిఫికెట్ పొందవచ్చు అన్నారు. కోర్స్ ఫీజు రూ.6వేలు అప్లికేషన్, ఇతర వివరాలు కళాశాలలో సంప్రదించొచ్చని తెలిపారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2022-23 విద్యా సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రెపాటి మాల్యాద్రి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మాచవరం గ్రామ ఎంపిటిసి కె. శ్రీనివాసులరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ ఎండ్లూరి మేరీ గ్రేస్, విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహనరెడ్డి, శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి మన పాఠశాల అభివద్ధికి, విద్యకి ఇస్తున్న ప్రాధాన్యత గురించి ప్రధానోపాధ్యాయుడు, ఎంపిటిసిలు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఈ ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకొని అభివద్ధి చెందాలని కోరారు.

న్యూ ఇయర్ వేడుకలకు దూరం


ప్రజాశక్తి-కందుకూరు: న్యూ ఇయర్ వేడుకలకు నెల్లూరు పార్లమెటరీపార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ ఇదేమి ఖర్మ- మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా కందుకూరుకి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చారు. ఈ క్రమంలో నారా చంద్రబాబు నాయుడుని చూడడానికి వేలాదిగా ప్రజలు తరలొచ్చారు. ఈ సందర్భంలో ఆప్రాంగణం వద్ద తొక్కిసలాటలో బాధాకరమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో 8 మంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మృతిచెందారని చెప్పారు. అధినాయకుడు చంద్రబాబు నాయుడు స్పందించి తెలుగుదేశం పార్టీ తరఫున చని పోయిన వారి కుటుంబాలకి అండగా నిలబడాలని ఉద్దేశంతో ప్రతి కుటుంబం వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. 15 లక్షల రూపాయలు చొప్పున బాధిత కుటుంబాలకు అందజేశారు. అంతేకాకుండా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొంతమందితో కలిసి మరో 9 లక్షల రూపాయలు ఆ కుటుంబాలకు మొత్తం 24 లక్షలు తెలుగుదేశం పార్టీ తరఫున అందించామన్నారు. చనిపోయిన ప్రతి కుటుంబానికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులని కోల్పోయినందున 2023 నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉండాలని నిర్ణయించుకుంనట్లు రాజేష్ తెలిపారు.



ఇంటూరి రాజేష్

ఎస్‌ఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్‌ఎఫ్‌ఐ 53వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రూరల్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రాంతంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సుకుమార్, సంతోష్‌లు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రూరల్ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భవించి 53 సంవత్సరాలు పూర్తయిందని 1970 లో కేరళలో ఈ విద్యార్థి సంఘం పురుడు పోసుకుందన్నారు. విద్యార్థి సంఘం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి ఇంటూరు భారతి

అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: గ్రామంలో జరగాల్సిన అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు తయారుచేసి సిద్ధం చేసేందుకు అధికారులందరూ కృషి చేయాలని జెడ్‌పిటిసి ఇంటూరి భారతి సూచించారు. మండలంలోని బడేవారిపాలెం గ్రామ సచివాల యంలో, ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శుక్రవారం శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను 2023-24 సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి మాధవి మాట్లాడారు. తొమ్మిది లక్ష్యాలను వివరించారు. వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామసర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



2023 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ బిల్డర్స్ అధినేత సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ నగర కార్యదర్శి కాయం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ క్యాలెండర్ భవన నిర్మాణ కార్మికుల కష్టాలను గుర్తు చేస్తుందని, ఒక స్ఫూర్తిగా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఈ క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటికే భవన నిర్మాణ కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ నూతన సంవత్సరం నుంచి ఆ సమస్యలన్నీ పోయి బాగుండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మికులందరూ నిర్మాణ కార్మికుల ఏ సమస్యలు ఉన్న ఆ సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా మేము ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణం నగర అధ్యక్షుడు పెంచలయ్య, సిఐటియు నాయకులు గజ్జ నాగేశ్వరరావు, పిట్ల సూర్యనారాయణ, సంపూర్ణమ్మ, ఊటుకూరు చైతన్య పాల్గొన్నారు.

ఎపిజిఇఎ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎపిజిఇఎ 2023 జిల్లా టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఎపిజిఇఎ క్యాలెండర్‌ను కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు ఆవి ష్కరిం చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎపిజిఈఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్‌కు ముందస్తు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించి ఎపిజి ఈఎ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: ఈనెల 28వ తేదీన కందుకూరులో జరిగిన దుర్ఘటన దురదష్టకరమని మతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ కందుకూరులో జరిగిన దుర్ఘటనలో కందుకూరు మండలం కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన కలవకూరి యానాది, ఓగూరు గ్రామానికి చెందిన గద్ద మధుబాబు, కందుకూరు పట్టణం గుర్రం వారి పాలెంకు చెందిన కాకుమారి నాగరాజా, ఉలవపాడు మండలం, ఆత్మకూరు గ్రామానికి చెందిన దేవినేని రవీంద్రబాబు, ఉలవపాడు గ్రామానికి చెందిన యాటగిరి విజయ, గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామానికి చెందిన ఉచ్చులూరు పురుషోత్తం, అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన మర్లపాటి చిన్న కొండయ్య మతి చెందినవారిలో ఉన్నారు. వారి కుటుంబ సభ్యులకు కందుకూరు సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మంత్రి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డితో కలిసి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున 8 మందికి రాష్ట్ర ప్రభుత్వం తరపున బ్యాంక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన కందుకూ రులో జరిగిన దుర్ఘటనలో 8 మంది మత్యువాత పడ్డారన్నారు. వారి కుటుంబాలను ఆదుకునేం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి అధికారులను, స్థానిక శాసనసభ్యులను అప్రమత్తం చేసి బాధితులకు సహాయ సహకారాలు అందజేయాలని క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని సూచించారన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయి శోకసంద్రంలోని వారిని పలకరించి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పామన్నారు. వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని అంత్యక్రియలు పూర్తయిన తర్వాత నేడు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. మతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు లేని లోటును తట్టుకొని ముందుకెళ్లేలా ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా మన్నారు. మతి చెందిన వారికి నివాళులర్పి స్తున్నామన్నారు. దుర్ఘటన ఎలా జరిగిందో త్వరగా పోలీసు విచారణ పూర్తి చేయించి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కందుకూరు ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ, కావలి ఆర్‌డిఓ శీనా నాయక్, తహాశీల్దార్ సీతారామయ్య పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మంత్రి

కట్టుదిట్టంగా రహదారి భద్రతా చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో రహదారి భద్రత చర్యలు కట్టుదిట్టంగా చేపట్టి ప్రమాదాలు నివారించాలని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలు జాతీయ రహదారుల్లో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. కావలి, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీల నుంచి ఇంకా నివేదికలు అందలేదని వెంటనే ప్రమాదం జరిగే ప్రాంతాలు పరిశీలించి సూచిక బోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కందుకూరు మోచర్ల రహదారి ప్రమాదంలో ఐదు గురు మతి చెందారని బాధ్యులైన వారికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు సూచిక బోర్డుల పై సరైన అవగాహన కలిగించాలన్నారు. జాతీయ రహదారులు ఆరువరుసల రహదారుల్లో ప్రతి 15 కిలోమీటర్ల జంక్షన్లో సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మకూరు బస్టాండ్ పై వంతెన నుండి సాయిబాబా దేవాలయం మార్గంలో ప్రమాదాలకు కారణమవుతున్న ఆక్రమణలను తొలగించేందుకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీలలోఈనెల 31వ తేదీ రాత్రి నుండి నిర్ణీత వేళల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ డి హరిత, డిటిసి బి చందర్, ఎన్ హెచ్ ఎ ఐ పి డి గోవర్ధన్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పెంచలయ్య ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రమేష్ నాథ్, డిఎస్‌పి సుభాన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధ నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజానాట్యమండలి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రజానాట్యమండలి మండల నూతన కమిటీ ఎన్నికైంది. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన ప్రజానాట్యమండలి కళాకారుల మండల మహాసభను నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మునుస్వామి, జాలాది కన్నయ్య, సహాయకార్యదర్శి తాటిబోయిన నారాయణ, గౌరవాధ్యక్షులు చెంచర్ల వెంకటరత్నయ్య, ఉపాధ్యక్షులుగా కనపర్తి ఆనంద్‌కుమార్, పలువురు కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఎన్నికైంది. ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జనసేనాని పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం శుక్రవారం 43వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వల్లభీధి, బ్రాహ్మణ వీధి ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన సిద్ధాంతాలను తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసానిచ్చారు. నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, ఆనంద్, భాను, తిరుమల, హరి బాబు, దొరబాబు, ప్రసాద్, సందీప్, రాజా, అశోక్, రమేష్, హజరత్, తదితరులున్నారు.

సచివాలయంలో ఎంపిపి తనిఖీ




ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని చెన్నూరు సచివాలయాన్ని ఎంపిపి తాళ్లూరి వెంకట ప్రసాద్‌నాయుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బందిని అనంతరం సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలను తీసుకొచ్చారని వారు తెలిపారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే సంక్షేమ పథకాలు అందే విధంగా చూసుకోవలసిన బాధ్యత సచివాలయ సిబ్బంది వాలంటీర్లపై ఉందన్నారు. సచివాలయ సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి



ప్రజాశక్తి-అల్లూరు: పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఒ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పురిణి సచివాలయంలో సర్పంచ్ మైనంపాటి స్వాతి అధ్యక్షతన జిపిడిపి ఆర్గనైజేషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీల్లో ప్రజల భాగస్వామ్యమే అభివృద్ధికి తోడ్పడుతుందని పిలుపునిచ్చారు. పారిశుధ్యం, ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచిన వీరేంద్ర, ఎంపిటిసి లిల్లీ, వైసిపి నాయకులు తాండ్ర మల్లికార్జున తదితరులున్నారు.

ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలి



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని చిల్లర, కిరాణా షాపుల్లో ఉండే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం విధించాలని ఎపి కన్స్యూమర్ రైట్స్ ఫోరం (ప్రొటెక్ట్ ఫోరం) మండల నాయకులు శుక్రవారం తహశీల్దారు అబ్దుల్‌హమీద్‌ను కోరారు. షాపుల్లో కాలపరిమితి ముగిసిన తినుబండారాలు అమ్ముతున్న షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ప్రజల అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోహెచ్.మౌలాన, ఉపాధ్యక్షులు డి.మహేష్, జనరల్ సెక్రటరీ చిన్న కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఎస్‌జిఎఫ్ నిర్వహించిన ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలో ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆత్మకూరు ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వెస్ట్ హైస్కూల్ విద్యార్థి ఎస్.నాని అండర్-17 విభాగంలో గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి బి.లక్ష్మణ్, శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఎస్ రఘు, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థి బి.ప్రణీత్ అండర్-14 విభాగంలో ఈ నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. జనవరిలో జంగారెడ్డిగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఈ క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఫుట్‌బాల్ క్లబ్ నిర్వాహకుడు ఎం.రవిచక్రవర్తి తెలిపారు.

ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు నిర్వహించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నూతన సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో రాగద్వేషాలకు అతీతంగా జరుపుకుందామని ఆత్మకూరు ఎస్ఐ శివశంకరరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి బైకు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందని, బైక్, కార్ రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వైన్ షాపులు, బార్‌లను నిర్ణీత సమయంలో మూసివేయాలని తెలిపారు.

నాగరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి: ప్రముఖ వ్యాపారవేత్త, స్నేహ శీలి, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వాసవిక్లబ్ గౌరవాధ్యక్షులు పొట్లూరి నాగరాజు జన్మదిన సందర్భంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మిత్రులు, కన్నడ సినీ రంగానికి చెందిన గ్రంథాలయం మూవీ హీరో 'మధ్యపేటి విష్ణు', హీరోయిన్ బాలీవుడ్ తార 'శ్రీసాగరిజవోర్', గ్రంథాలయం, వైరం, కన్నడ, తెలుగు సినీ డైరెక్టర్ 'సాయి శివన్'లు నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబు రోడ్‌షోకు తరలిన నాయకులు



ప్రజాశక్తి-పొదలకూరు : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా శుక్రవారం కోవూరు పట్టణంలో నిర్వహిస్తున్న రోడ్డు షోకి పొదలకూరు టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది తరలిపోయారు. గ్రామాల నుండి కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో, బైకుల్లో స్వచ్ఛందంగా బయల్దేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు మల్లిగార్జున్ నాయుడు, ఐక్యయ్యనాయుడు, కోదారు, భాస్కర్ రెడ్డి, అక్కెం సురేకర్ రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, పులిపాటి. వెంకటరత్నం నాయుడు, తదితరులున్నారు.

అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



ప్రజాశక్తి-పొదలకూరు : మండలంలోని పులికల్లు గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ జి.వి.సుబ్బమ్మ అధ్యక్షతన సెక్రటరీ మాధవి 2023-24 సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. ముందుగా జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి మహిళలు పిల్లలు, అట్టడుగు వర్గాలు, వికలాంగుల వారి భాగస్వామ్యం ఉండాలని వీరి సూచనలను ఎంపి, వారికి ఏం కావాలి అని పంచాయతీ ప్రజలే వారి గొంతు వినిపించాలన్నారు. పంచాయతీలోని మూడు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, అధికారులు వెలుగు సిసి వెంకటేశ్వర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది సంక్షేమ అధికారి శ్రీలక్ష్మి వ్యవసాయ అధికారి శ్రీనివాస తేజ, ఇంజనీరింగ్ అధికారి అరుణ, ఎఎన్ఎం ప్రసన్న, నాయకులు పెంచలరెడ్డి, నారాయణరెడ్డి, పొదుపు మహిళలు, అంగన్వాడీల శ్రీదేవి, విజయలక్ష్మి, పల్లవి,ఆశా సుమతి, తదితరులున్నారు.

ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-సంగం : కావలి కాలువ రెగ్యులేటర్ వద్ద సంగంకు చెందిన తిరుపతయ్య అనే వృద్ధుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారం మేరకు సిఐ నాయక్, ఎస్ఐ నాగార్జున రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొద్దికాలం నుండి వృద్ధుడు అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు.

నేరాలు తగ్గుముఖం : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో సెక్యూరిటీ సిస్టమ్ అందుబాటులోకి రావడం, నగరంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల క్రిమినల్ యాక్టివిటీస్, దొంగతనాలు భారీగా తగ్గుముఖం పట్టినట్లు, అదే సమయంలో రికవరీ శాతం పెరిగిందని జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో 2022 క్రైమ్ రివ్యూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి సిహెచ్ విజయరావు మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో జరిగిన నేరాల సంఖ్యతో ఈ ఏడాది పోల్చుకుంటే నేరాల సంఖ్య పరిశీలిస్తే గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. దొంగతనాలు, హత్యాయత్నాలు అధికంగా జరిగినప్పటికీ వాటన్నింటినీ త్వరితగతిన పోలీసులు చేధించామన్నారు. ముఖ్యంగా విజబుల్ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించామని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, రికవరీ శాతం పెరిగిందని, నిందితులను ఎక్కువ సంఖ్యలో అదుపులోకి తీసుకున్నామన్నారు. క్రైమ్ ఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

టిడిపికి బిసిలు అండగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

తెలుగుదేశం పార్టీకి అండదండలిచ్చి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, బి.సి.లపై కక్షగట్టి, వారి సంక్షేమాన్ని కాజేసిన జగన్‌రెడ్డిని గద్దెదించాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం రోడ్‌షోలో పాల్గొన్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాత్రికి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో బస చేశారు. శుక్రవారం ఉదయం ఆయన "బి.సి.లకు ఇదేమీ ఖర్మ" పేరుతో బి.సి.లతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సి. కులాలైన యాదవ, గమండ్ల, భట్రాజు, విశ్వ బ్రాహ్మణ, మత్స్యకార, తదితర కులాలకు చెందిన ప్రతినిధులు తమకు వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి ఆర్థిక పథకాలు అందలేదని, తామంతా బి.సి.లకు అండ అయిన టిడిపిని గెలిపిస్తామని తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ గతంలో టిడిపి పరిపాలించిన 5ఏళ్లలో 120 కులాలకు చెందిన బి.సి.లకు 1000కోట్లు రూపాయలు సంక్షేమం అందజేశామన్నారు. మత్స్యకార సొసైటీలకు చెరువులు, రిజర్వాయర్లు ఏర్పాటుచేసి జీవనోపాధి కల్పించామన్నారు. 15.74 లక్షలమంది మత్స్యకారులకి వేట నిషేధ సమయంలో ఒక్కొక్కరికి రూ.4,500 నగదు, 25కిలోల బియ్యం, పప్పులు, ఉప్పు, పంచదార, చింతపండు అందజేశామన్నా రు. 18 యూనివర్శిటీలుంటే వాటిలో 9 యూనివర్శిటీలకు బి.సి.లను పెట్టామన్నా రు. 80 ప్రతిష్టాత్మక నామినేటెడ్ పదవుల్లో బి.సి.లను పెట్టామని గుర్తుచేశారు. టిడిపి ప్రభుత్వ సలహాదారుల్లో 30మంది బి.సి.లుండేవారన్నారు. 3.75లక్షల మంది కి కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందజేశామన్నారు. అదే జగన్ రెడ్డి పరిపాలనలో బి.సి.లపై కక్ష సాధిం పులు చేశారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు తీసేసి కేవలం లక్షమందికి మాత్రమే అందజేశారన్నారు. యూనివర్శిటీ ల్లో జగన్‌రెడ్డి సామాజికవర్గం వారికే వి.సి.లుగా నియామకాలిచ్చా రన్నారు. బి.సి.ల నుంచి బలవంతంగా 8వేల ఎకరాల భూములను లాక్కున్నారన్నారు. 468మంది బి.సి.లపై దాడులు చేయాంచా రని విమర్శించారు. టిడిపిలోని బి.సి. నేతలు అయ్యన్నపాత్రుడు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు, బీద రవిచంద్ర, కాలవ శ్రీనివాసులుపై దాడులు చేయించారని తెలిపారు. తప్పుడు కేసులు పెట్టి జైల్లో కూడాపెట్టించారని తెలిపారు. బి.సి.కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. 5ఏళ్లలో తాము బి.సి.ప్లాన్‌కి రూ.46వేలకోట్లు ఖర్చుపెడితే, జగన్ మూడేళ్లలో ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. బి.సి.లకు స్వయం ఉపాధికి ఏటా 3వేల కోట్ల రూపాయలు రుణాలందజేస్తే, జగన్ రూ.34648కోట్ల బి.సి.ల నిధులను దారి మళ్లించారన్నారు. 34శాతం రిజర్వేషన్ కొనసాగింపుతో వేలాదిమందికి తాము పదవులు ఇస్తే, వారు రిజర్వేషన్‌తీసేయడంతో 16,800 రాజకీయ పదవులకు బి.సి.లను దూరం చేశారన్నారు. తాము బి.సి.లకు పెళ్లి కానుకలిస్తే, వారు పెళ్లి కానుకను రద్దు చేశారన్నారు. 221.47 కోట్లతో 1187 కమ్యూనిటీ హాళ్లు, 12 బి.సి.భవనాల నిర్మాణాలు టిడిపి చేస్తే, వైసిపి అధికారం లోకి వచ్చిన వెంటనే నిర్మాణాలను నిలిపి వేశారన్నారు. తాము 964 కోట్లతో ఆదరన పనిముట్లు ఇస్తే, వారు పనిముట్లు ఇవవ్వలేదని, ఆదరన పథకాలు రద్దు చేశారని, 47కోట్లు స్వాహా చేశారని తెలిపారు. రాయితీలు ఎత్తివేశారన్నారు. 11.63 మంది రజకులుంటే కేవలం 82వేలమంది రూ.10వేలు విదిలించారని తెలిపారు. ఇంతటి కక్ష పూరితమైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి, బి.సి.లకు అండదండగా ఉండే టిడిపిని గెలిపిస్తే తాము బిసిలను ఆదుకుంటామని చంద్రబాబునాయుడు హామీనిచ్చారు. ఈ సదస్సు మాజీమంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరుగగా, జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, పలువురు బి.సి.నాయకులు పాల్గొన్నారు.

విమానాశ్రయ భూములు పరిశీలన



దగదర్తి విమానాశ్రయ శిలాఫలకం వద్ద చంద్రబాబునాయుడు..

ప్రజాశక్తి-దగదర్తి : తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని దామవరంలో గ్రీన్ ఫీల్ విమానాశ్రయం కోసం సేకరించిన భూములను శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018లో దామవరంలో విమానాశ్రయం కోసం సరిపడా భూములున్నాయని, నేల కూడా అనుకూలంగా ఉండడంతో అంతేగాక ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో దామవరంలో విమానాశ్రయం నిర్మించేందుకు శంకుస్థాపన చేశామని తెలిపారు. విమానాశ్రయాన్ని కందుకూరి సమీపంలో నిర్మిస్తున్నారని చెప్పడం సైకో పరిపాలనకు నిదర్శనమని తెలిపారు. అంతేగాక కృష్ణపట్నం పోర్టులో పేపర్ పరిశ్రమను నిర్మించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చాయని తెలిపారు. దీనివల్ల అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు ఉండేవన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమలు నిర్మించేందుకు ముందు కొచ్చిన పరిశ్రమవేత్తలు వెనక్కి వెళ్లిపోవడంతో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు మిగిలిపోయార న్నారు. ఈ పరిపాలన చూస్తే సైకో పరిపాలనగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సైకో పరిపాలన పోవాలంటే మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. మీరందరూ సహకరిస్తే ఇది సాధ్యమవుతుంద న్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు, దగదర్తి మండల నాయకులు మాలపాటి రవీందర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీసిఎంకు వినతినిస్తున్న జెన్కో పరిరక్షణకమిటీ సభ్యులు

ఎపి జెన్కో ఆందోళనకు మద్దతివ్వాలి

ప్రజాశక్తి-కావలి

ఎపి జెన్కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 345 రోజులుగా జరుగుతున్న ఆందోళనకు మద్దతు ప్రకటించాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి శుక్రవారం కావలిలో పరిరక్షణ కమిటీ, జెఎసి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, బీద రవిచంద్ర, బొమ్మి సురేంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎఐఎఫ్‌టియు న్యూ జిల్లా నాయకులు పి.యానాదయ్య, లక్ష్మీరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు కళ్యాణ్, ప్రసాద్, సిపిఎం నాయకులు పి.పెంచలయ్య, టి.మాల్యాద్రి ఎపిజెన్కో జెఎసి నాయకులు సిహెచ్. ఆదిశేషయ్య, ఎ.అనిల్. కె.రవి, భాస్కర్, పి.మోహన్ రావు, శ్యామ్, సునీల్, ఈశ్వరయ్య, నక్క మోహన్‌రావు తదితరులు ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు. ఎపిజెన్కో ఆందోళనకు చంద్రబాబు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

వికలాంగుల వినతి...



ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును శుక్రవారం వికలాంగులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనతో పాటు ఎక్స్‌చైర్మన్ గొను గుంట్ల కోటేశ్వరరావుని కలిసి వారి సమస్యలను తెలియజేశారు. వికలాంగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటరావు, కోడూరు సోమయ్య, మాధవరావు భాస్కర్, మాలకొండయ్య, నారాయణ, మహబూబ్ బాషా, బాజీశంకర్, లక్ష్మి పొలమ్మ, సుబ్రమణ్యం, గాలం మాలకొండయ్య పాల్గొన్నారు.

బిల్లులు అందజేయకుండా ఇబ్బందులు..

- జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మతో వరికుంటపాడు జెడ్‌పిటిసి

ప్రజాశక్తి-వరికుంటపాడు



నాడు-నేడు పనులు చేస్తున్న పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్టిమేషన్ల ప్రకారం బిల్లులు అందజేయకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ వరికుంటపాడు జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర జెడ్‌పిచైర్మన్ ఆనం అరుణమ్మకు వివరించారు. శుక్రవారం నెల్లూరులో జరిగిన జిల్లా జెడ్‌పి విద్యా వైద్య కమిటీ సమావేశంలో జెడ్‌పిటిసి మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుంటే వరికుంటపాడు మండలంలో ఆ అభివృద్ధిని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డుకుంటున్నారంటూ ఆవేదన చెందారు. అనంతరం వైద్యం పరంగా మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే వరికుంటపాడు మండలంలో పూర్తిస్థాయిలో గ్రామీణ హెల్త్‌సెంటర్లను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. అలాగే మండలంలో వివిధ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

'నలంద' విద్యార్థులకు ఎంఇఒ ప్రశంసలు

ప్రజాశక్తి-కావలి



నవభారత రాష్ట్రీయ జ్ఞానపీఠం వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో విజయం సాధించిన నలంద టాలెంట్ స్కూల్ విద్యార్థినులు పి.సువర్ణిక, వి.హర్షితల ను శుక్రవారం ఎంఇఒ కె.శ్రీధర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను కనబరిచిన సువర్ణికను, హర్షితను గూర్చి మాట్లాడుతూ వీరు భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతేగాక పిల్లలలోని నైపుణ్యాన్ని, ప్రతిభను గుర్తించి ప్రతియేటా ఎంతోమంది పిల్లలను పోటీ పరీక్షల కోసం తయారు చేస్తూ ఉన్న నలంద యాజమాన్యాన్ని, టీచర్లను కూడా అభినందించారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల చైర్మన్ ఎమ్‌డి మజహర్ మాట్లాడుతూ తాను స్థాపించిన ఈ నలంద విద్యాసంస్థల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడమే కాకుండా వారిలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలియజేశారు. తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఇప్పుడు ఎంతో గొప్ప స్థాయిలో ఉన్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బోగోలు ఎంపిపి నిధులతో బోగోలు బజారు ముస్లిం మైనారిటీ ఏరియాలో శుక్రవారం సిసిరోడ్డు నిర్మాణం పనులను వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించామని, పనులు పూర్తిస్థాయిలో జరిగేలా ఎంఎల్‌ఎ పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు మేకల శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు తుపిరి పెంచలయ్య, మండల కో అప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, శ్రీనివాసులు, నవాజ్, ఎంపిటిసి సుందర్‌రాజ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో సిఐటియు ప్రచార యాత్ర

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్రఉపాధ్యక్షులు రమాదేవి

జనవరి 2, 3, 4 తేదీలలో భీమవరంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర 16వ మహాసభల సందర్భంగా 28వ తేదీన కుప్పంలో ప్రారంభమైన ప్రచారయాత్ర శుక్రవారం ఉదయం కావలి పట్టణానికి చేరింది. అనంతరం ఉదయగిరి రోడ్డు కూడలిలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి 44 కార్మిక చట్టాలను మార్పు చేసిందని నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింద న్నారు. కార్మికుల హక్కులు కోల్పోతున్నారని, కార్మిక ఉద్యోగ భద్రత తగ్గుతుందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను విచ్చలవిడిగా అంబానీ, అదానీ లాంటి బడాపారిశ్రామికవేత్తలకు తక్కువ ధరలకు అప్పగిస్తుందని విమర్శించారు. అంతేకాకుండా రైల్వే ఆస్తులను ప్రయివేటీకరిస్తుందని, రైల్వే ఛార్జీలతో పాటు అన్నిరకాలుగా ప్రజలపై భారం మోపుతుంద న్నారు. ముఖ్యంగా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, తక్కువ జీతాలతో ఎక్కువ శ్రమ చేపిస్తున్నారని విమర్శించారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులపై జరగబోయే రాష్ట్ర మహాసభలలో చర్చించి, రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్ధిష్టమైన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వంత పాడుతూ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ముఖ్యమంత్రి ప్రశ్నించకుండా రాష్ట్రం లో ఉన్న ఒకే ఒక దామోదరం సంజీవయ్య పేరుతో ఉన్న విద్యుత్ జెన్కో ఆదానికి అప్పగించేందుకు చూస్తున్నాడన్నారు. జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అక్కడ ఉద్యోగులు, కార్మికులు 345 రోజులుగా పోరాటాలు కొనసాగిస్తుంటే, ప్రభుత్వం పట్టీపట్టనట్లుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో పయనిస్తూ రాష్ట్ర ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజాకార్మిక పోరాటాలు కొనసాగిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్.రెహానాబేగం, పట్టణ సిఐటియు అధ్యక్షులు ఎ.వి.కృష్ణయ్య, కార్యదర్శి వై.కృష్ణ మోహన్, నాయకులు కె.జాన్, బి.కృష్ణయ్య, సిపిఎం నాయ కులు పి.పెంచలయ్య, ఎస్.వెంకయ్య, షేక్.మస్తాన్, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహ, పి.శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

సకాలంలో యూరియా అందించాలి

- కౌలు, రైతు సంఘాల నాయకులు వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

అవస్థలు పడుతున్న రైతులకు సకాలంలో యూరియా అందించి ఆదుకోవాలని ఆత్మకూరు కౌలురైతు, ఎపి రైతు సంఘం నాయకులు శుక్రవారం వ్యవసాయ అధికారి కిషోర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక లోపమో.. ముందస్తు చర్యలు కొరవడడమో.. కారణాలు ఏవైతే నేం.. ఎరువుల సక్రంగా అందగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని ఏడాది రబీ సాగులో విస్తీర్ణం 13వేల ఎకరాలు కాగా అందులో 7 వేల ఎకరాలు వరినాట్లు వేసినట్లు, మిగిలిన 6 వేల ఎకరాలకు రైతులు వరినాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పట్టణంలో గ్రోమోర్ కేంద్రం వద్ద రైతులు ఎరువుల కోసం బారులు బారులు తీరి పడికాపులు కాస్తున్నారన్నారు. మండలంలో సుమారు 13వేల ఎకరాలు వరిపంట నాటి ఉన్నారని ఒక ఎకరాకి మూడు బస్తాలు చొప్పున 60 వేల బస్తాలు అవసరమై ఉందన్నారు. అయితే మార్కెట్ సరుకు దొరికే అవకాశం లేదని, పైగా యూరియాను ప్రయివేట్ కంపెనీలైన గ్రోమోర్ సిండికేట్ ఫార్మర్ సొసైటీలకు అనుమతులు ఇచ్చి రైతులకు తగినంత సప్లయి చేయలేక ఇబ్బంది పడుతూ రైతులను కూడా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. మండలంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఇచ్చి రైతులను ఆదుకోవాల్సి ఉండగా.. ఉత్సవ విగ్రహాలు లాగా ఆర్‌బికె భవనాలు నిర్మించి ప్రజలను మోసం చేయడం తప్ప ఇంకేమీ లేదని వ్యవసాయ శాఖ రైతులపై దయతలచి మార్క్‌ఫెడ్ వారితో సంప్రదించి ఆ ఎరువులు విత్తనాలు పురుగు మందులు ఆర్‌బికెలకు అనుసంధానం చేసి రైతుల సమస్యలను తీర్చాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, ఎపి వ్యవసాయ సంఘం ఆత్మకూరు అధ్యక్ష కార్యదర్శులు లక్కు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ, ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.యస్.119/2019

బిట్వీన్
1.వేములపాటి బాల వెంకటేశ్వర్లు మరియు వగైరాలు ... అప్పీలెంట్స్
వర్సెస్
1.వేములపాటి కోటేశ్వరరావు మరియు వగైరాలు ... రెస్పాండంట్స్
టు
ఆర్ 10
ఊటుకూరి ఈశ్వరమ్మ
భర్త ప్రభాకర రావు
R/o ఊటుకూరు గ్రామం
విడవలూరు మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

పైన ఉదాహరించిన అప్పీలు దావాలో గౌరవ కోర్టు వారు పలుమార్లు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కాబట్టి తేదీ 06-01-2023 న ఉదయం గం.10-30 ని. లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడర్ గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టు ముందు హాజరై, మీయొక్క ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ 06-01-2023
ఉదయం గం.10-30 ని. లకు

ఇట్లు
చీరాల మురళి
న్యాయవాది, ఒంగోలు
సెల్ నం.9550649899


సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. 27 అజెండా అంశాలతో కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా కొనసాగింది. తొలుత మున్సిపల్ అధికారులు అజెండాలో పొందుపరిచిన అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు తమ వార్డుల పరిధిలో సమస్యల గురించి కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ బి.సుందరరామిరెడ్డి విగ్రహాన్ని పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేయాలని ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో అజెండాలో చేర్చడంతో విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణాన్ని మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరున ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా ఆత్మకూరు అభివృద్ధి ఫోరం ద్వారా నిర్మిస్తున్నారని వారికి కౌన్సిల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సభ్యులందరూ తమ హర్షం వ్యక్తం చేశారు. 3వ వార్డు కౌన్సిలర్ గౌస్‌బాషా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల తొలగింపు కోసం నోటిసులు జారీ చేస్తున్నారని, అనేకమంది పేదలు ఈ పింఛన్ల మీదే ఆధారపడి జీవిస్తుంటారని తెలిపారు. అధికారులు పింఛన్ల విషయమై తనిఖీలు నిర్వహించి అందరికీ సామాజిక పింఛన్లు అందేలా చూడాలని కోరారు. 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో అభివృద్ధి పనులు, తదితర వివరాల కోసం ఇప్పటికే మూడుసార్లు అర్జీలు దాఖలు చేశామని, ఇంకా పారిశుధ్య పనులలో భాగంగా బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన కొబ్బరినూనె, చెప్పులు ఇతర సామాగ్రిని అందచేయాలని కోరారు. స్పందించిన చైర్‌పర్సన్ సమాధానమిస్తూ తన దృష్టికి సమస్యలను తీసుకొస్తే వెంటనే చర్చించి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అవసరమైన చోట్ల పారిశుధ్య పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి మూడు నెలలకు పట్టణానికి నీటిని సరఫరా చేసే ట్యాంక్‌ను శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. పారిశుధ్య కార్మికుల విషయంలో పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే అలవెన్సులు, ఇతర సామాగ్రి అందిస్తారని, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కూడా వాటిని అందించేందుకు ప్రయత్నిస్తామని తెలియజేశారు. కౌన్సిల్ సమావేశంలో 2వ వార్డు వెంకట్రావుపల్లి వద్ద డంపింగ్ యార్డు నిర్మాణం, బోర్ వెల్ ఏర్పాటుతో పాటు 18, 16, 9, 6, 21, 22, 23, 10, 11, 12, 3, 4, 2, 20, 5, 14, 19 17, 1, వార్డుల పరిధిలో డ్రెయినేజీ, సిమెంటు రోడ్ల నిర్మాణాల కోసం అధికారులు కౌన్సిల్ అజెండాలో పొందుపరచగా సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అదే విధంగా జగనన్న లే అవుట్లలో అదనపు పైప్ లైన్ నిర్మాణం, ఆత్మకూరు- అప్పారావుపాళెం వద్దనున్న పెన్నానది పంపు హౌస్ నిర్మాణం చేసేందుకు పనులను ప్రతిపాదించగా వాటికి ఆమోదం తెలిపారు. మొత్తం మీద కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా ముగిసింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ కెవి శ్రావణ్‌కుమార్

ప్రకటన

పెంట్రాల గ్రామ పంచాయితీలోని చీమలపెంట గ్రామంలోని చీమలపెంట చెరువులో చేప పిల్లలు వేసి పెంచుకొని పట్టుకొనుటకు వేలం పాట తేది: 6-1-2023 ది శుక్రవారం ఉదయం 12.00 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయం పెంట్రాల నందు నిర్వహించుట జరుగును. సదరు పాటలో పాల్గొనే వారు డిపాజిట్‌గా రూ.5000/- చెల్లించవలసి ఉంటుంది. దీనిపై తగు వివరములకు గ్రామ పంచాయితీ కార్యదర్శిని సంప్రదించగలరు.

పెంట్రాల గ్రామ పంచాయితీ కార్యదర్శి
బి. యశోధర
ఫోన్: 6302111291

CHANGE OF NAME

I, SYED SHAHEENA(Old Name) resident of D.No: 16-10-5, Sri Hari Nagar, Near TDP office, Muthyalapalem, Mini bypass road, Nellore,SPSR NELLORE Dt, AP. Here by declare that I have changed my name as **SYED SHAHINA**(New Name) W/o SYED ABDUL KHADAR.